జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 12 | అక్టోబర్ | 2026 ◆ పేజీలు : 8



# గిరిజన దర్బార్, ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ**



భద్రాచలం, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి): భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమాలకు అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ సూచించారు. ఈ మేరకు ఆదివారం వారు

మిగతా 2 లో...

# పెద్దమ్మ తల్లి ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి మహోత్సవాలు

- మొదటిరోజు పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి వనమా దంపతులు



**కొత్తగూడెం కలెక్టరేట్, పాల్వంచ/ అక్టోబర్ 11,(ప్రజా జ్యోతి)** పాల్వంచ మండల పరిధిలోని కేపీ జగన్నాథపురంలో కొలువుతీరిన పెద్దమ్మ తల్లి దేవాలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మొదటి రోజు పూజల్లో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, పద్మావతి దంపతులు, కిలారు నాగేశ్వరరావు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావుకు పెద్దమ్మ తల్లి దేవాలయ ఈవో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా వనమా వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని అందంగా అలంకరించడంతో పాటు భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం ఆహ్లాదాన్ని కలిగించిందన్నారు, అమ్మవారి దర్శనం కోసం

మిగతా 2 లో...



6 లో..

# రూ.6 లక్షలు ఇచ్చా.. నాకేం కాదు!

- సలహా ఇచ్చారు.. ఒక మెట్టు తీసేయమన్నారు..
- ఇప్పుడు త్వరగా షాప్ ఓపెన్ చేసుకోమంటున్నారు!
- ఎంజీ రోడ్డు డ్రైనేజీ ఆక్రమణదారుడి సంచలన వ్యాఖ్యలు?
- అధికారులు, నేతలకు ముడుపులు అందినట్లు జోరుగా ప్రచారం!
- స్థానిక శాసన సభ్యులు జోక్యం చేసుకోని ఉక్కుపాదం మోపాలని డిమాండ్..

కొత్తగూడెం ఎంజీ రోడ్డులో ఫుట్‌పాత్‌ను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణం వెనుక అసలు కథ ఏమిటో, అధికారులు ఆడిన నాటకానికి సూత్రధారులు ఎవరో బట్టబయలవుతోంది. సెట్‌బ్యాక్ లేకుండా, డ్రైనేజీని కమ్మేస్తూ చేపట్టిన కట్టడంపై కార్పొరేషన్ యంత్రాంగం ఏ ప్రయోజనాల కోసం ఇప్పటి వరకు మౌనం వహించిందో తెలుపుతూ స్థానికంగా ప్రచారంలో ఉన్న విషయాలు సంచలనం రేపుతున్నాయి. "నేను ఊరికే నిర్మాణం చేయడం లేదు.. దీనికోసం ఇప్పటికే ఇవ్వాల్సిన వారికి రూ. 6 లక్షల రూపాయలు ముడుపులు ఇచ్చేశాను.. నన్ను ఎవ్వరూ ఏమీ చేయలేరు" అని సదరు భవన యజమాని ధీమా వ్యక్తం చేసినట్లు ప్రచారం సాగుతుండటం పట్టణంలో పెను తుఫాను రేపుతోంది.

● భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి




2 లో..

# సింగరేణి పరిహారంలో దొంగ పత్రాల దందా...

# మున్సిపాలిటీలో మౌలిక వసతులకు పెద్దపీట

- శివలింగాపురంలో రూ.25 లక్షల సీసీ రోడ్డు, డ్రైన్ ప్రారంభం...
- పీహెచ్సీ, అంగన్ వాడీ వద్ద అభివృద్ధి పనులు పూర్తి...
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు...

2 లో...



## గిరిజన దర్బార్, ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

(మొదటి పేజీ తరువాయి...)

సంయుక్త ప్రకటన విడుదల చేశారు. గిరిజనులు, ప్రజలు తమ సమస్యలకు సంబంధించి లిఖితపూర్వక ఫిర్యాదులను అందజేయాలని కోరారు. సంబంధిత శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు, డివిజన్ అధికారులు ఉదయం 10.30 గంటలకు కార్యాలయ సమావేశ మందిరాల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో స్పందించాలని సూచించారు.

## మున్సిపాలిటీలో మౌలిక వసతులకు పెద్దపీట...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు. అక్టోబర్ 11, ప్రజా జ్యోతి:** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురంలో రూ.25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, సైడ్ డ్రైన్ ను ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఘనంగా ప్రారంభించారు. శివలింగాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్ వాడీ కేంద్రం వద్ద ఈ అభివృద్ధి పనులను చేపట్టారు. చాలా కాలంగా ఈ ప్రాంతంలో రోడ్డు లేక, డ్రైన్ వ్యవస్థ సరిగా లేక ప్రజలు, రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే నిధులతో రూ.25 లక్షలు మంజూరు చేసి సీసీ రోడ్డు, సైడ్ డ్రైన్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి చోటా రోడ్లు, డ్రైన్లు, తాగునీటి సౌకర్యం కల్పించడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి మహోత్సవాలు



(మొదటి పేజీ తరువాయి...)

భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారనీ, నవరాత్రుల తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించనున్నా రనీ తెలిపారు, దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అమ్మవారి కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజల జీవితాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు. పెద్దమ్మ తల్లి దేవాలయం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తూ, ప్రతి సంవత్సరం నిర్వహించే ఉత్సవాలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటుందన్నారు ,శరన్నవరాత్రి మహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని కోరారు, ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కనగాల బాలకృష్ణ, పార్టీ మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్ మూర్తి, పూసల విశ్వనాథం, పార్టీ 32వ డివిజన్ కార్పొరేటర్ గుగులోతు రాంబాబు, పార్టీ 39వ డివిజన్ కార్పొరేటర్ గోవడ గుణచరిత్, వై ఆర్ నాయుడు (డిష్ నాయుడు), దాసరి నాగేశ్వరరావు, కొంచర్ల రామకృష్ణ (ఆర్కె) మాజీ చైర్మన్ అన్వర్ పాషా, పార్టీ 46వ డివిజన్ ఇంచార్జ్ ముత్యాల ప్రవీణ్, పార్టీ 47వ డివిజన్ ఇంచార్జ్ మిరియాల అలివేలు, డాబా శంకర్, సేవియా, పెనితల ప్రభాకర్ రెడ్డి, వెంకటనారాయణ, ఏనుగుల శ్రీను, డి ఆర్ కె ,పరిటాల సుబ్బారావు, నాయకులు ఆనంద్, తెలంగాణ సురేష్, చంద్ర శేఖర్, వెంగళరావు, మాజీ సర్పంచ్ అనిత, తోక్కుగూడెం రమేష్, దంతాల బోర వీర్రాజు, అబిబూ, అచ్చ నరేందర్, మాజీ ఎంపీటీసీ మార్గం గురవయ్య, జగన్నాధపురం నాయకులు వెంకటనారాయణ, పత్తిపాటి శీను, శ్రీశైలం, జగన్నాధపురం రమేష్, తదితరులు పాల్గొన్నారు




# సింగరేణి పరిహారంలో దొంగ పత్రాల దందా...

- మల్లెపల్లి ఓసీలో భూమా ఫియా చేతివాటం...
- 813 ఎకరాల్లో భారీ కుంభకోణం..! జిల్లాలోనే కళ్ళు చేదిరే అవినీతి...
- అధికార ముసుగులో దళారీ రాజ్యం...
- అర్హులకు అన్యాయం, అనర్హులకు పరిహారం..?
- భాధితులు 400 అయితే 1400 మంది ఎలా వచ్చారో...
- ఒక్కసారిగా 1000 మంది ఎక్కడి నుంచి పుట్టుకొచ్చారు..?
- ములుగు, ఖమ్మం, మహబూబాబాద్, ఇతర జిల్లాల వారికి మణుగూరు భూములు ఎలా వచ్చాయి..?
- ప్రశ్నిస్తే మౌనమే సమాధానం.. వారం రోజులుగా నోరు మెదపని రెవెన్యూ శాఖ...
- నిజమైన నిర్వాసితుల గోస ఎవరికి పట్టదు..?

**మణుగూరు రెవెన్యూ డివిజన్ లో భూమి అమ్ముకునే దందా మొదలైందా..? సింగరేణి పరిహారం పేరుతో కోట్ల రూపాయల లూటీకి తెరలేపారా..? అంటే నిజం అనే తెలుస్తోంది. మల్లెపల్లి ఓ పెన్ కాస్ట్ పరిధిలోని 813 ఎకరాల భూ సర్వేలో జరిగిన అక్రమాలు చూస్తే ఇది తప్ప మరొకటి కాదనే అనుమానాలు బలపడుతున్నాయి. 400 మంది ఉన్న బాధితుల జాబితా ఒక్కసారిగా 1400కు పెరగడం, పొరుగు జిల్లాల వ్యక్తుల పేర్లు మణుగూరు పట్టాదారుల జాబితాలో దర్శనమివ్వడం వెనుక మామూలు కథ లేదు. అధికారుల అండ లేకుండా, దళారుల హస్తం లేకుండా ఈ భారీ కుంభకోణం జరగడం అసాధ్యం. వారం రోజులుగా గ్రామం మొత్తం భగ్గుమంటున్నా, రెవెన్యూ కార్యాలయం నోరు మెదపకపోవడం, ఫైళ్లు బయటకు రాకుండా జాగ్రత్త పడటం చూస్తుంటే.. లోగుట్టు ఏదో పెద్దదే ఉందని స్పష్టమవుతోంది. అర్హుల నోటి కాడ కూడు కొట్టి, అనర్హులకు కోట్లు పంచే ఈ పాపానికి బాధ్యులు ఎవరో తేలాల్సిందే.. ఫైళ్లలో దాగిన నిజాలు బయటకు రావాల్సిందే..!**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు. అక్టోబర్ 11, ప్రజాజ్యోతి...** సింగరేణి యాజమాన్యం చేపట్టిన భూసేకరణ జాబితాలో చోటుచేసుకున్న అవకతవకలు ఇప్పుడు జిల్లాలోనే రచ్చకెక్కాయి. అధికారిక లెక్కల ప్రకారం 813 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించి ఇటీవల విడుదల చేసిన హక్కుదారుల లిస్టులో 1400 మంది పేర్లు ఉండటం చర్చనీయాంశంగా మారింది. గతంలో ఇదే భూమికి కేవలం నాలుగు వందల మంది మాత్రమే ఉన్నారని రికార్డుల్లో ఉందని తెలుస్తోంది. మూడేళ్ల వ్యవధిలోనే మరో వెయ్యి మంది ఎలా వచ్చి చేరారో ఎవరికీ అర్థం కాని ప్రశ్నగా మిగిలింది. ఈ జాబితాను పరిశీలిస్తే దిమ్మతిరిగే నిజాలు బయటపడుతున్నాయి. మణుగూరు మండలంలో ఎన్నడూ అడుగుపెట్టని వ్యక్తులు, పొరుగు జిల్లాలకు చెందిన వారు కూడా ఇక్కడ భూములు ఉన్నట్లుగా రికార్డుల్లో ఎక్కారు. కొందరికి సొంత ఊరిలోనే సెంటు భూమి లేకపోయినా, మల్లెపల్లి పరిధిలో ఎకరాలకు ఎకరాలు ఉన్నట్లుగా పత్రాలు సృష్టించినట్లు తెలుస్తోంది. దీనంతటి వెనుక కొంతమంది మధ్యవర్తులు కోట్ల రూపాయల ఆశతో నకిలీ దస్తావేజులు తయారు చేశారనే ప్రచారం జిల్లాలోనే జోరుగా సాగుతోంది. అసలు రైతులు మాత్రం కన్నీరు పెడుతున్నారు. తాత ముత్తాతల నుంచి వస్తున్న భూములకు సరైన గుర్తింపు లేకుండా పోయిందని, తమ పేర్లను పక్కన పెట్టి బయటి వారికి పెద్దపీట వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిహారం కోసం తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగితే పట్టించుకునే నాథుడే లేడని వాపోతున్నారు. అనర్హులకు కోట్లు దక్కితే, నిజమైన బాధితుల కుటుంబాలు రోడ్డున పడతాయని ఆందోళన చెందుతున్నారు.

**రికార్డ్స్ బయట పెడితే అన్ని రంగులు బయట పడుతాయి...**

భూ వ్యవహారంపై గత ఏడు రోజులుగా స్థానికంగా పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నా, బాధ్యులైన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఎలాంటి వివరణ ఇవ్వకుండా, ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా తప్పించుకు తిరుగుతున్నారు. దీంతో వారి తీరుపై అనుమానాలు మరింత బలపడుతున్నాయి. రికార్డులను బయటపెట్టాలని కోరితే ఫైళ్లు పరిశీలనలో ఉన్నాయంటూ దాటవేస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రతి సర్వే నంబర్ కు సంబంధించిన పాత పహాణీలు, కొత్త పట్టాదారుల ఆధార్ కార్డులు, బ్యాంక్ ఖాతాలను క్రాస్ చెక్ చేయాలని కోరుతున్నారు. తప్పుడు పత్రాలతో పరిహారం కొట్టేయాలని చూసిన వారిపై, అందుకు సహకరించిన సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**అధికారులు, దళారులు కుమ్మక్క...**

మల్లెపల్లి ఓపెన్ కాస్ట్ విస్తరణ కోసం చేపట్టిన భూసేకరణ ప్రక్రియ ఇప్పుడు పెద్ద అవినీతి కుంభకోణంగా మారింది. సింగరేణి సంస్థ నుంచి కోట్ల రూపాయల పరిహారం పొందడానికి అధికారులు, దళారులు కుమ్మక్కై అక్రమ జాబితాను తయారు చేశారనే ఆరోపణలు సంచలనం సృష్టిస్తున్నాయి. కేవలం 813 ఎకరాల కోసం 1400 మందికి పరిహారం ఇవ్వాలని జాబితా రూపొందించడం వెనుక భారీ మతలబు ఉందని స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**సర్వేలో 400..! తుది జాబితాలో 1400...?**

మూడేళ్ల క్రితం నిర్వహించిన ప్రాథమిక సర్వేలో ఈ ప్రాంతంలో కేవలం 400 మంది మాత్రమే బాధితులుగా ఉన్నట్లు అధికారులే చెప్పారు. కానీ ఇప్పుడు విడుదల చేసిన తుది జాబితాలో ఆ సంఖ్య 1400కు చేరింది. అంటే మూడేళ్లలో కొత్తగా 1000 మంది హక్కుదారులు పుట్టుకొచ్చారు. వీరిలో చాలా మంది పొరుగు జిల్లాలైన ఖమ్మం, మహబూబాబాద్, ఇతర ప్రాంతాలకు చెందిన వారు కావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఒక్క ఎకరం కూడా లేని వారి పేర్లు కూడా పట్టాదారుల జాబితాలో చేరడం చూస్తే అక్రమాలు ఏ స్థాయిలో జరిగాయో అర్థమవుతోంది.

**అర్హులకు మొండి చెయ్యి..! అనర్హులకు డబ్బులు పైచెయ్యి..**

ఈ మొత్తం వ్యవహారంలో అసలైన మల్లెపల్లి గ్రామ నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని కోల్పోయి, పరిహారం కోసం ఎదురు చూస్తున్న వారికి అధికారులు మొండి చెయ్యి చూపుతున్నారు. దళారుల ద్వారా వచ్చిన నకిలీ పత్రాలను ఆమోదించి, అనర్హులకు లబ్ధి చేకూర్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు గండి పడటంతో పాటు, నిజమైన బాధితులకు రావాల్సిన పరిహారం తగ్గిపోయే ప్రమాదం స్పష్టంగా తెలుస్తోంది. రెవెన్యూ అధికారులు మౌనం వహించడం వెనుక ఏదో తేడా ఉందని స్థానికులు అనుమానిస్తున్నారు. సర్వే నంబర్లు, పాత రికార్డులు, ప్రస్తుత జాబితాను బహిరంగంగా పెట్టి విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.

**జిల్లా కలెక్టరే సమగ్ర విచారణ జరపాలి...**

భూ స్కాం పై వస్తున్న ఆరోపణలు జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని, మల్లెపల్లి ఓసీ భూ సర్వేపై సమగ్ర విచారణకు ఆదేశించాలని నిర్వాసితులు కోరుతున్నారు. ప్రతి ఎకరా భూమి వివరాలు, ప్రతి హక్కుదారుడి ఆధార్, పట్టా పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలంటున్నారు. అనర్హుల పేర్లను తొలగించి, అర్హులకు మాత్రమే న్యాయం చేయాలని డిమాడ్ చేస్తున్నారు. అక్రమాలకు పాల్పడిన అధికారులు, దళారులపై కఠిన చర్యలు తీసుకోకపోతే, నిర్వాసితుల హక్కుల కోసం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

# సింగరేణి చొరవ.. 112 మందికి కొలువులు!

- ఫాక్స్‌కాన్‌లో 87 మంది మహిళలకు అవకాశం
- హైదరాబాద్‌కు బయలుదేరిన తొలి విడత బృందం
- సోలార్ సాంకేతిక నిపుణులుగా మరో 25 మంది ఎంపిక
- జీవీటీసీ నైపుణ్యాభివృద్ధి కేంద్రం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి బాటలు






**భద్రాద్రి కొత్తగూడెం / సింగరేణి ప్రతినిధి, సెప్టెంబర్ 11, (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ చూపుతున్న చొరవ బొగ్గు గని పరివాహక ప్రాంతాల్లోని నిరుద్యోగ యువత జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోంది. సంస్థ ఆధ్వర్యంలోని రామగుండం–1 (ఆర్జీ–1) ఏరియా జీవీటీసీ నైపుణ్యాభివృద్ధి కేంద్రం నిర్వహించిన ఉద్యోగ ఇంటర్వ్యూల్లో మొత్తం 112 మంది అభ్యర్థులు కొలువులు సాధించారు. వీరిలో ప్రసిద్ధ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థ 'ఫాక్స్‌కాన్'లో 87 మంది మహిళలకు ఉద్యోగాలు లభించగా, సోలార్ సాంకేతిక నిపుణులుగా మరో 25 మంది పురుష అభ్యర్థులు ఎంపికయ్యారు. ఫాక్స్‌కాన్‌కు ఎంపికైన మహిళల్లో తొలి విడతగా 55 మంది ఆదివారం గోదావరిఖని నుంచి హైదరాబాద్‌కు పయనమయ్యారు.

### ›› నైపుణ్య శిక్షణతో ఆర్థిక స్వావలంబన..

సింగరేణి ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగ యువతకు మారుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఉచిత శిక్షణ అందిస్తూ ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ కేంద్రం పనిచేస్తోంది. ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క రెండేళ్ల క్రితం ప్రారంభించిన ఈ నైపుణ్యాభివృద్ధి కేంద్రం ద్వారా ఇప్పటివరకు 500 మందికి పైగా యువతకు ఉపాధి అవకాశాలు లభించినట్లు యాజమాన్యం వెల్లడించింది.గత వారం నిర్వహించిన నేరుగా ఇంటర్వ్యూలలో 127మంది మహిళలు హాజరుకాగా, 87 మంది ఫాక్స్‌కాన్ సంస్థకు ఎంపికయ్యారు. వీరంతా హైదరాబాద్‌లోని తయారీ కేంద్రంలో ఆపిల్ ఇయర్‌పాడ్స్, ఎలక్ట్రానిక్ విడిభాగాల అసెంబ్లింగ్ విభాగాల్లో పని చేయనున్నారు. స్థానిక మహిళలకు పారిశ్రామిక రంగంలో ఇటువంటి అవకాశాలు రావడం వారి ఆర్థిక పురోగతికి ఎంతగానో దోహదపడనుంది.

### ›› సోలార్ రంగంలోనూ అవకాశాలు..

మరోవైపు సోలార్ సాంకేతిక నిపుణుల కోర్సులో శిక్షణ పొందిన 27 మంది పురుష అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా, వారిలో 25 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆర్జీ–1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు మరో పది రోజుల్లో ఎల్ అండ్ ఎన్ సంస్థలో విధుల్లో చేరనున్నారు.

### ›› అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

సింగరేణి ప్రభావిత ప్రాంత యువతకు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో శిక్షణ ఇచ్చి, ఉద్యోగ అవకాశాలతో అనుసంధానిస్తున్నామని జీఎం లలిత్ కుమార్ పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో పనిచేస్తూ వృత్తిలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జీఎంకే ఆఫీసర్ ఎస్.కె. చంద్రశేఖర్, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, టాస్క్ మేనేజర్ డాక్టర్ కౌసల్య, ఎల్ అండ్ ఎన్ డైరెక్టర్ కౌశల్, ఫాక్స్‌కాన్ హెచ్‌ఆర్ ప్రతినిధి ఆర్. శ్రీనివాస్, జీవీటీసీ మేనేజర్ మాధవరెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# కోయ భాషా పరిరక్షణకు సమిష్టి కృషి చేయాలి



**భద్రాచలం, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** భద్రాచలంలో 12వ జాతీయ గోండి–కోయ భాషా వర్క్‌షాప్‌పై ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గిరిజన అభ్యుదయ భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో వర్క్‌షాప్ వివరాలను సమీక్షించారు. ఐటీడీఏ సహకారంతో అక్టోబర్ 2 నుంచి 6 వరకు ఐదు రోజులపాటు వర్క్‌షాప్ నిర్వహించారు. తొమ్మిది రాష్ట్రాల నుంచి సుమారు 150 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. కోయ భాషా నిఘంటువులో 20 వేలకు పైగా కొత్త పదాలను చేర్చడం విశేషం. గోండి–కోయ భాషల ప్రామాణీకరణ, పరిరక్షణకు ఈ కార్యక్రమం కీలకంగా నిలిచింది. కోయ భాషను భావితరాలకు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. బాల సాహిత్యం, బాలగేయాలు, ప్రాథమిక పాఠ్యపుస్తకాలు రూపొందించాలని అభిప్రాయపడ్డారు. బహుభాషా నిఘంటువుల రూపకల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. పాఠశాల స్థాయి నుంచే మాతృభాషా విద్యను ప్రోత్సహించాలని సూచించారు. డిజిటల్ మాధ్యమాల ద్వారా కోయ భాషా వనరులను అందుబాటులోకి తేవాలని పేర్కొన్నారు. కోయ భాష ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్రకు ప్రతీక అని తెలిపారు. భాషా పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మడివి నెహ్రూ, పూనెం వీరభద్రం, తెల్లం రమణయ్యతో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్రాంతి విద్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు
- పాఠశాల కరస్పాండెంట్ పానుగంటి సమత శ్రీనివాస్



**భద్రాచలం, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** పట్టణంలోని. స్థానిక క్రాంతి విద్యాలయంలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పాఠశాల కరస్పాండెంట్ పానుగంటి సమత శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. దీంతో పాఠశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పానుగంటి సమత శ్రీనివాస్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి ,సాంప్రదాయాలకు ప్రతీక అని, మన పండుగలు, సంప్రదాయాలను నేటి తరం విద్యార్థులు తెలుసుకొని, వాటి గొప్పతనాన్ని భావితరాలకు అందించాలని సూచించారు.విద్యార్థులు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల కూడా అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. ఇలాంటి వేడుకలు విద్యార్థుల్లో ఐకమత్యం, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. హేమ శిల్ప మరియు అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

- ఆధ్యాత్మిక భావనతో మానసిక ప్రశాంతత
- అమ్మవారి కటాక్షంతో సుఖసంతోషాలు కలగాలి
- ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలను పర్యవేక్షించాలి
- ఎమ్మెల్యే కూనంనేని





**కొత్తగూడెం కలెక్టరేట్, పాల్వంచ / అక్టోబర్ 11,(ప్రజా జ్యోతి)** అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ మండలంలోని కేపీ జగన్నాధపురం గ్రామంలో కొలువుతీరిన పెద్దమ్మ తల్లి దేవస్థానంలో ఆదివారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు, ఆధ్యాత్మిక భావన సమాజంలో మానసిక ప్రశాంతతను నింపుతాయన్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు క్యూలైన్లు, తాగునీరు, ప్రసాదాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు. ఉత్సవాలు ప్రశాంతంగా సాగేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, ఆలయ ఈవో విజయ్ కుమార్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు డి సుధాకర్, కార్పొరేటర్ వీసంశెట్టి విశ్వేశ్వరరావు, నిమ్మల రాంబాబు, వీ పద్మజ, నాయకులు శనగారపు శ్రీనివాసరావు, బీవీ సత్యనారాయణ, బానోతు రవి, రంజిత్, గొర్లె నరేష్, సక్రు, రాందాస్, కిరణ్ కుమార్, అల్లి వెంకటేశ్వర్లు, సంజీవరావు, రామారావు, కాంగ్రెస్ నాయకులు కొండ వెంకన్న, మహిపతి రామలింగం, బాలినేని నాగేశ్వరరావు, గంధం నరసింహారావు, బార్ల జోషి తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలను ఫారెస్ట్ గ్రౌండ్ లో చేయడం హర్షనీయం

**ఇల్లందు, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** దసరా ఉత్సవాలను ఫారెస్ట్ గ్రౌండ్ లో చేయడం హర్షనీయమని, అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే, మున్సిపల్ పాలకవర్గానికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు టిడిపి ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎన్నో విళ్ళ నుండి ఆనవాదిగా వస్తున్న దసరా ఉత్సవాలను తిరిగి ఫారెస్ట్ గ్రౌండ్ లోనే పునర్ ప్రారంభించడం



ఎంతో సంతోషకరమన్నారు. ఇల్లందులో జరిగే దసరా ఉత్సవాలను వీక్షించడానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో ఎంతో ఆసక్తిగా వస్తారని గుర్తు చేశారు. జమ్మి పూజ, పాలపిట్ట దర్శనం, వివిధ వార్డు నుండి వచ్చే రథాలు ప్రజలను ఎంతో ఆకర్షించేయవని, కొన్నాళ్లుగా ఈ శోభ లేదని తిరిగి ఫారెస్ట్ గ్రౌండ్ లో దసరా ఉత్సవాలు నిర్వహించడం ద్వారా ప్రజలు సైతం సంతోషం వ్యక్తం చేస్తారని పేర్కొన్నారు.

›› **తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ**

ఎన్నో ఏళ్ల నుండి ఆనవాయితీగా వస్తున్న దసరా ఉత్సవాలను తిరిగి ఫారెస్ట్ లోనే పున ప్రారంభించడం ఎంతో సంతోషకరమని ఇల్లందు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రల వంశీ తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలంటే ఇల్లెందుకు ఇల్లందు పరిసర ప్రాంత ప్రజలకు ఎంతో కనువిందుగా జరిగేవి ఇక్కడి దసరా ఉత్సవాలను వీక్షించడానికి సుధీర ప్రాంతాల నుండిప్రజలు ఎంతో ఆసక్తికరంగా వచ్చేవారని ఇందులో జమ్మి పూజ, పాలపిట్ట చూద్దాం, వివిధ వార్డు నుండి వచ్చే రథాలు ప్రజలను ఎంతో ఆకర్షించేయవని కొన్నాళ్లుగా ఈ శోభ లేదని తిరిగి ఫారెస్ట్ గ్రౌండ్లో దసరా ఉత్సవాలను నిర్వహించడం ద్వారా పునర్ వైభవం వస్తుందని ఎంతో చరిత్ర కలిగిన ఈ దసరా ఉత్సవాలను తిరిగి ఫారెస్ట్ గ్రౌండ్లో నిర్వహించడం శుభ పరిణామని ఈ కార్యక్రమాన్ని వీల్లంత ప్రజలకు అందిస్తున్న ఇల్లందు మున్సిపల్ పాలకవర్గానికి చైర్మన్ గారికి ఇల్లందు గారికి ఇల్లంత తెలుగుదేశం పార్టీ నుండి అభినందన తెలియజేస్తూ వారికి సంపూర్ణ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా ముద్రగడ వంశీ తెలిపారు.

# ఓటర్ల తొలగింపుపై ఎన్నికల సంఘం తీరును నిరసిస్తున్నాం!

- **ఎస్ఐఆర్ పేరుతో తొలగించిన ఓటర్లను పునరుద్ధరించాలి**
- **ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి**
- **సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డిమాండ్**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 11, ప్రజాజ్యోతి:** ఎస్ఐఆ ర్ పేరుతో ఓటర్లను తొలగించడాన్ని నిరసిస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్




రాజీనామా చేయాలని సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. తొలగించిన ఓటర్లందరి పేర్లను తిరిగి ఓటర్ల జాబితాలో చేర్చాలని, ఈ వ్యవహారంపై క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరింది. భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కుల్లో ఓటు హక్కు అత్యంత విలువైనదని సంఘం పేర్కొంది. ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండాలనే లక్ష్యంతో బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది. ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపు ప్రజాస్వామ్యంపై ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జోక్యం చేసుకోవాలని సంఘం కోరింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసేలా చర్యలు తీసుకోవడంతోపాటు, ఎస్ఐఆర్ పేరుతో తొలగించిన ఓటర్లందరి పేర్లను తిరిగి జాబితాలో చేర్చాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వరరావు, కోశాధికారి జిమ్మిడి మల్లేష్, కేంద్ర కమిటీ కార్యవర్గ సభ్యుడు పొన్నగంటి అంకుష్, కే. మనీష్ విక్టర్, కొత్తగూడెం ఏరియా శాఖ సభ్యుడు చెరుపల్లి నాగరాజు, కార్పొరేట్ ఏరియా శాఖ కార్యదర్శి సూరజ్ పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలి

**ఇల్లందు, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంతోపాటు నేరాల నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఇల్లందు డిఎస్పి యు వెంకన్న బాబు సూచించారు. ఆదివారం బోడు పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, స్టేషన్ పరిసరాలు, భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది విధుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. తెలంగాణ స్పెషల్ పోలీస్ (టిజిఎస్పి) సిబ్బంది విధులు, గార్డ్ నిర్వహణను తనిఖీ చేయడంతో పాటు పోలీస్ సిబ్బంది కిట్‌లను పరిశీలించి, సిబ్బందితో పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని, సైబర్ నేరాల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి




అక్రమ రవాణా, విక్రయాలు, ఇతర మాదకద్రవ్యాల కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, విశ్వసనీయ సమాచారం సేకరించి, నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు, అల్లరి మూకలు, రౌడీ షీటర్లు, ఇతర అసాంఘిక శక్తుల కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేప



ట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికగా వినాలని, వారితో గౌరవప్రదంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా స్పందించి చట్టబద్ధమైన పరిష్కారం కోసం కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో పరిశుభ్రత, క్రమబద్ధత, రికార్డులు, సామగ్రి నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని, 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ స్టేషన్‌ను ఎల్లప్పుడూ శుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచాలని సూచించారు. పోలీస్ సిబ్బంది తమ కిట్‌లను ఎల్లప్పుడూ సిద్ధంగా, సక్రమంగా ఉంచుకోవాలని, పరేడ్ ద్వారా శారీరక దృఢత్వం, సమన్వయం, విధి నిర్వహణలో అప్రమత్తతను పెంపొందించుకోవాలన్నారు. ప్రతి సిబ్బంది వ్యక్తిగత క్రమశిక్షణ, సమయపాలన, విధి నిబద్ధత, బాధ్యతాయుత ప్రవర్తనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా వృత్తిపరమైన నైపుణ్యంతో విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రజల రక్షణ, నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణ మరియు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, బోడు, టేకులపల్లి ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా పూర్వ విద్యార్థుల దినోత్సవం నిర్వహించాలి

- **ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో విజ్ఞప్తి**

**భద్రాచలం, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, ఇంటర్, డిగ్రీ కళాశాలలు, విశ్వవిద్యాలయాల స్థాయిలో ప్రభుత్వం అధికారికంగా పూర్వ విద్యార్థుల దినోత్సవాన్ని నిర్వహించాలని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల 1991–94 బీఏ పూర్వ విద్యార్థులు తీర్మానించారు. ఆదివారం కళాశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తాము చదువుకున్న విద్యాసంస్థల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులను భాగస్వాములను చేయాలని, ప్రభుత్వమే సమ్మేళనాలను నిర్వహించి వారిని ప్రోత్సహించాలని కోరారు. కళాశాల అభివృద్ధికి మరింత మంది పూర్వ విద్యార్థులను సమీకరించి త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పెరిక సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాసరావు, ఆంధ్రజ్యోతి ఖమ్మం బ్యూరో ఇన్‌చార్జి నలజాల వెంకటరావు, కుంచాల రమేష్, రామ్ లాల్, ఎం.పద్మ తదితరులు పాల్గొన్నారు.



# నవంబర్ 14 నుంచి 30వరకు నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్

- **విజేతకు రూ.60 వేలు.. రన్నరప్‌కు రూ.40 వేలు నగదు బహుమతులు**

**భద్రాచలం, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే నెహ్రూ కప్ అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు నవంబర్ 14 నుంచి 22 వరకు జరగనున్నాయి. ఈ ఏడాది 30వ టోర్నమెంట్‌ను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తోటమల్ల బాలయోగి, వాతాడి దుర్గా అశోక్ తెలిపారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో టోర్నమెంట్ షెడ్యూల్‌ను వెల్లడించారు. 1994 నుంచి నిర్వహిస్తున్న ఈ పోటీల్లో విజేతకు రూ.60 వేలు, రన్నరప్‌కు రూ.40 వేల నగదుతో పాటు ట్రోఫీలు, వ్యక్తిగత అవార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనాలనుకునే జట్లు అక్టోబర్ 31లోగా తమ ఎంట్రీలను కన్వీనర్ ఎస్.కె. సలీంకు అందజేయాలని సూచించారు. వివరాలకు 9440101108 నంబర్‌ను సంప్రదించాలన్నారు. టోర్నమెంట్ గౌరవ చైర్మన్‌గా పాకాల దుర్గాప్రసాద్, గౌరవ అధ్యక్షుడిగా ఎస్.కె. అజీమ్, గౌరవ సలహాదారులుగా ఉడతా రమేష్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా అట్లూరి శ్రీధర్, కన్వీనర్‌గా ఎస్.కె. సలీం, కార్యదర్శిగా ఎం. నాగార్జున, కోశాధికారిగా కుంచాల సదానందం (సిద్దు) వ్యవహరించనున్నారు. ఉపాధ్యక్షులుగా గుమ్మలూరి శ్రీనివాసరావు, బాలమురళీకృష్ణ, సహాయ కార్యదర్శులుగా పూనెం ప్రదీప్ కుమార్, ఆనంద్ పాల్, కుప్పాల తేజ బాధ్యతలు నిర్వహించనున్నారు.

# రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయండి

- **నిమ్మల రాంబాబు**

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి)** ఎల్ నీ నో ప్రభావంతో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో నేడు సోమవారం నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు నిమ్మల రాంబాబు పిలుపునిచ్చారు, పాల్వంచ మండల పరిధిలోని (మొండికట్ట) సత్యనారాయణపురంలో కొంగర అప్పారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిమ్మల రాంబాబు మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులు అనుకూలంగా లేక పోవటం తో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని. వేల రూపాయల పెట్టుబడులు పెట్టి పెంచుకున్న పంటలు వరి, మొక్కజొన్న, పత్తి, మిరప, వేరుశనగ తదితర పంటలు ఎండల తీవ్రతకు నిలువున ఎండిపోయే పరిస్థితికి చేరుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు , కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ప్రతి రైతు వేసిన పంటలను సమగ్ర సర్వే నిర్వహించి పత్తి, వేరుశనగ, మొక్కజొన్న, మిరప పంటలకు ఎకరానికి 50వేల రూపాయల చొప్పున. పప్పు ధాన్యాల పంటలకు ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున. వరి పంటకు ఎకరానికి 40 వేల రూపాయలు చొప్పున రైతులకు పరిహారం అందించాలని కోరారు, అదేవిధంగా 50 సంవత్సరాలు నిండిన



పేద రైతులందరికీ నెలకు పదివేల రూపాయల చొప్పున పెన్షన్ మంజూరు చేయాలని. వాగులు, కాలువలు, చెరువులు లాంటి నీటి వనరులను వినియోగంలోకి తెచ్చేందుకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని. రైతాంగ పంటలకు పంటల బీమా పథకం వర్తింపజేయాలని. రైతాంగ రుణాలు వెంటనే మాఫీ చేయాలని తదితర డిమాండ్లతో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగే రైతాంగ ధర్నాకు పాల్వంచ మండలంలోని అన్ని గ్రామాల నుండి, అన్ని వర్గాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, రైతు సంఘం మండల నాయకుడు చిల్లా కృష్ణ, ప్రజా సంఘాల నాయకులు అల్లి వెంకటేశ్వర్లు, కోరం శేఖర్, నిమ్మల మోహన్ రెడ్డి, వేముల నరేష్, సంపంగి నవీన్, ఓర్సు సారయ్య, బాదే చెన్నయ్య, విజయ్ కుమార్, గండికోట దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదుతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు

- ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయండి.. కార్యకర్త లదే బాధ్యత..!
- హనుమాన్ ఫంక్షన్ హాల్ లో పినపాక కార్య కర్తల సమావేశం
- బీఆర్ఎస్ జిల్లా అధ్య క్షుడు రేగా కాంతారావు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు. అక్టోబర్ 11, ప్రజాజ్యోతి**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు సాధించాలంటే ఓటరు నమోదే కీలకమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. ఆదివారం మణుగూరు పట్టణంలోని హనుమాన్ ఫంక్షన్ హాల్ లో పినపాక నియోజకవర్గ కార్యకర్తల సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సమావేశానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కూడా హాజరయ్యారు. అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలని ఈ సందర్భంగా రేగా కాంతారావు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఓటరు నమోదు ప్రక్రియపై రాకేష్ రెడ్డితో కలిసి ఆయన వివరంగా చర్చించారు. నియోజకవర్గంలో ఉన్న అర్హులైన పట్టభద్రులను గుర్తించి, వారందరినీ ఓటర్లుగా నమోదు చేయించే బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని కోరారు. ప్రతి మండలం, ప్రతి గ్రామంలో పట్టభద్రుల జాబితా తయారు చేయాలని సూచించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలాన్ని చాటాలంటే ఇప్పటి నుండే క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు.

## కొత్త జిల్లాలకు దశాబ్ది వేడుకలు

- మణుగూరులో ఘనంగా రన్ కే
- కేసీఆర్ హయాంలో ఏర్పడ్డ జిల్లాలకు బీఆర్ఎస్ సంబరాలు
- పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు. అక్టోబర్ 11, ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పడి దశాబ్ది పూర్తి చేసుకున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు నిర్వహిస్తోందని పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మణుగూరు పట్టణంలో రన్ కే జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రేగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పరిపాలనా సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాల్లో కొత్త జిల్లాల ఏర్పాటు ఒకటని, దానివల్ల పాలన ప్రజలకు మరింత చేరువైందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అప్పట్లో మణుగూరు లాంటి మారుమూల ఏజెన్సీ ప్రాంత ప్రజలు జిల్లా పనుల కోసం ఖమ్మం వరకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు కొత్తగూడెంలోనే అన్ని పనులు పూర్తవుతున్నాయని గుర్తు చేశారు. ఈ రన్ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మొద్దు నిద్ర వీడని సర్కార్

- మూడేళ్లు గడిచినా చేసింది శూన్యం
- ప్రభుత్వానికి పట్టభద్రులే టార్గెట్
- డిగ్రీ పట్టభద్రులు ఓటుతో బుద్ధి చెప్పండి
- పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి రాకేష్ రెడ్డి





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు. అక్టోబర్ 11, ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరిచకుండా మొద్దు నిద్ర పోతుందని ఖమ్మం–వరంగల్–నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి రాకేష్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆదివారం మణుగూరులోని హనుమాన్ ఫౌంక్షన్ హల్ లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడినారు. ప్రస్తుతం ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికే ప్రభుత్వం వచ్చి మూడేళ్లు అవుతోందని, ఈ పట్టభద్రుల ఎన్నిక పూర్తయ్యేసరికి మూడున్నరేళ్లు అవుతుందని ఆయన తెలిపారు. మూడున్నరేళ్లు పనిచేయాల్సిన ప్రభుత్వం ఇప్పటివరకు ఏమీ చేయలేదని, మొద్దు నిద్రపోతున్న ప్రభుత్వంగా మిగిలిపోయిందని విమర్శించారు. ఇక ముందు మిగిలిన ఏడాదిన్నరలో కూడా ఈ ప్రభుత్వం చేసేదేమీ లేదని ఆయన జోస్యం చెప్పారు. పట్టభద్రుల ఎన్నికను కేవలం ఒక వస్త్రంగా, ఒక ఆయుధంగా వాడుకునే క్రమంలో ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. అందుకే ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రుడు తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రాకేష్‌రెడ్డి పట్టభద్రులకు పిలుపునిచ్చారు.

## అటవీ అధికారుల నూతన కార్యవర్గం ఏకగ్రీవం

- అధ్యక్షుడిగా తొలం వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా శాంతి, సంస్థాగత కార్యదర్శిగా ధనలక్ష్మి ఎన్నిక
- సందేళ్లపాడులో సర్వసభ్య సమావేశం.. నలభై మంది అటవీ సిబ్బంది హాజరు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి. అక్టోబర్ 11, ప్రజాజ్యోతి** జూనియర్ అటవీ అధికారుల సంఘం మణుగూరు విభాగం నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం సందేళ్లపాడు నర్సరీలో పి. ఎర్రయ్య అధ్యక్షతన ఏకగ్రీవంగా జరిగాయి. ఈ సర్వసభ్య సమావేశంలో ఖాళీ అయిన మూడు కీలక పదవులకు సభ్యుల ఏకాభిప్రాయంతో నూతన ప్రతినిధులను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తొలం వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా ఎ. శాంతి, సంస్థాగత కార్యదర్శిగా ఎ. ధనలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికల పరిశీలకులుగా కిన్నెరసాని విభాగ అధ్యక్షుడు రామకృష్ణ, పాల్వంచ విభాగ అధ్యక్షుడు క్రాంతి కుమార్, సంస్థాగత కార్యదర్శి శోభన్ బాబు వ్యవహరించగా, మణుగూరు విభాగం తరపున సంయుక్త కార్యదర్శి జి. బాబురావు, కోశాధికారి భీంచందర్ ఎన్నికల నిర్వహణలో పాల్గొన్నారు. అశ్వాపురం, మణుగూరు, బయ్యారం శ్రేణులకు చెందిన సుమారు నలభై మంది అటవీ అధికారులు, సంఘ సభ్యులు హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి సభ్యులు అభినందనలు తెలిపి, సంఘ ఐక్యతను కాపాడుతూ సభ్యుల సంక్షేమం, సమస్యల పరిష్కారం, పరస్పర సహకారం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు.

## భద్రాచలంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



**భద్రాచలం, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్‌లో అపస్మారక స్థితిలో కనిపించిన గుర్తుతెలియని వ్యక్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని, అతని ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచా రం ఇవ్వాలని పట్టణ సీఐ చెట్ల రాజు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కుంట, చింతూరు, చట్టి ప్రాంతాలకు వెళ్లే బస్సులు నిలిచే 15వ నంబర్ ప్లాట్‌ఫాం వద్ద అతడిని గుర్తించిన ఆర్టీసీ భద్రతా సిబ్బంది ఆసుపత్రికి తరలించారు. మృతుడి వ యస్సు సుమారు 45 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉంటుందని, పసుపు రంగు టీషర్టు, గులాబీ రంగు గళ్ల లుంగీ ధరించి ఉన్నాడని పట్టణ సీఐ పేర్కొన్నారు. మృతుడి పేరు, చిరునామా, కుటుంబ సభ్యుల వివరాలు తెలియరాలేదన్నారు. మృతుడిని గుర్తించినవారు, అతడి వివరాలు తెలిసినవారు భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. వివరాల కోసం 8712682106, 8712682105 నంబర్లకు సమాచారం అందించాలని సీఐ విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రస్థాయి అండర్-17 హాకీ పోటీలకు జిల్లా జట్టు



**సుజాతనగర్, అక్టోబర్ 11,(ప్రజాజ్యోతి):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అండర్–17 హాకీ పోటీల్లో పాల్గొనేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హాకీ జట్టు సిద్ధమైంది. జిల్లా ఎస్‌జీఎఫ్‌ఐ సెక్రటరీ భావుసింగ్ పర్యవేక్షణలో నిర్వహించిన ఎంపికల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులు ఈ టోర్నమెంట్‌లో జిల్లా తరపున బరిలోకి దిగుతున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల–అలంపూర్ ప్రాంతంలో జరగనున్న ఈ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు జట్టు సభ్యులు ఉత్సాహంగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్‌ఐ జిల్లా సెక్రటరీ భావుసింగ్ మాట్లాడుతూ, జిల్లా క్రీడాకారులు మైదానంలో నిరంతర సాధనతో, క్రమశిక్షణతో ఆడి అత్యుత్తమ ప్రతిభను కనబరచాలని ఆకాంక్షించారు. జిల్లాలో హాకీ క్రీడాభివృద్ధికి జరుగుతున్న కృషికి, విద్యార్థుల పట్టుదలకు ఈ అవకాశం దక్కడం నిదర్శనమని పేర్కొన్నారు. ఈ పోటీల్లో అద్భుత ప్రదర్శనతో విజయాలు సాధించి, ఉన్నతస్థాయి (జాతీయ) పోటీలకు ఎంపిక కావడంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పలువురు హర్ష భావం వ్యక్తపరిచారు. తదుపరిగా క్రీడాభిమానులు, వ్యాయామ ఉపాధ్యాయులు జిల్లా జట్టు సభ్యులకు అభినందనలు తెలిపారూ, శుభాకాంక్షలు అందించారు.

## నేడు పాల్వంచలో హోటల్స్ బంద్

**కొత్తగూడెం కలెక్టరేట్, పాల్వంచ / అక్టోబర్ 11,( ప్రజా జ్యోతి)** పాల్వంచ పట్టణంలోని ఫుడ్ వ్యాపార సంస్థల యజమానులు–ఆయా హోటల్స్ లలో పనిచేస్తున్న వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12న మంగళవారం పాల్వంచలోనీ అన్ని రకాల ఫుడ్ వ్యాపారస్తులు బందు పాటించేందుకు పాల్వంచ హోటల్స్ అసోసియేషన్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు విశ్వేశ్వర మాట్లాడుతూ హోటల్స్ యజమానులు రేపు నిర్వహించే బందులో భాగంగా అంబేద్కర్ సెంటర్లో సమీపంలో గల మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు ,కావున పట్టణంలోని హోటల్ యజమానులు, వర్కర్లు అందరూ సమావేశానికి హాజరై బందు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాల్వంచ హోటల్స్ అసోసియేషన్ నాయకులు కోరారు.

## ఇల్లందులో దసరా నవరాత్రులకు సరికొత్త వైభవం

- 3వ వార్డులో కౌన్సిలర్ దండు సారయ్య ఆధ్వర్యంలో కనీవినీ ఎరుగని రీతిలో నవరాత్రి ఉత్సవాలు
- 9 రోజులు.. 9 ప్రత్యేక అలంకరణలు..
- భారీ సెట్టింగులతో భక్తులకు కనువిందు



**ఇల్లందు, అక్టోబర్, 11 (ప్రజాజ్యోతి):** దసరా నవరాత్రి ఉత్సవాలకు ఇల్లందు పట్టణంలోని 13వ వార్డు కొత్త కాలనీ వేదికగా మారింది. స్థానిక 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య ఆధ్వర్యంలో ఆదివారం దసరా నవరాత్రులను ఇంతకుముందెన్నడూ లేని విధంగా అత్యంత ఘనంగా, వైభవంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇల్లందు పట్టణంలో ఇప్పటివరకు నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలకు భిన్నంగా, ప్రజలను ఆకట్టుకునే విధంగా భారీ సెట్టింగులు, ప్రత్యేక అలంకరణలతో నవరాత్రి వేడుకలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ముఖ్యంగా తొమ్మిది రోజుల పాటు తొమ్మిది ప్రత్యేక అలంకరణలు ఏర్పాటు చేసి ప్రతిరోజూ భక్తులకు కొత్త అనుభూతిని కలిగించేలా ప్రణాళిక రూపొందించారు. ప్రతి రోజు ప్రత్యేకతను చాటే విధంగా అమ్మవారి అలంకరణలు, భారీ సెట్టింగులు, విద్యుత్ అలంకరణలతో 13వ వార్డు కొత్త కాలనీని పండుగ వాతావరణంలోకి తీసుకురానున్నారు. నవరాత్రి ఉత్సవాలు 13వ వార్డుకే కాకుండా ఇల్లందు పట్టణ ప్రజలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. దసరా నవరాత్రుల సందర్భంగా భక్తులు, మహిళలు, చిన్నారులు, యువత కుటుంబ సమేతంగా తరలివచ్చేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కౌన్సిలర్ దండు సారయ్య తెలిపారు. భక్తి, ఆధ్యాత్మికతతో పాటు పండుగ సందడిని ప్రజలకు అందించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తొమ్మిది రోజులు.. తొమ్మిది అలంకరణలు.. ప్రతి రోజు ఒక కొత్త వైభవం" అనే విధంగా నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లందు పట్టణ ప్రజలందరూ 13వ వార్డు కొత్త కాలనీలో నిర్వహించే దసరా నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య కోరారు.

## నవరాత్రి వేడుకలకు చుంచుపల్లి సిద్ధం

- కొలువుదీరనున్న దుర్గమ్మ.. నేటి నుంచి ఆధ్యాత్మిక సందడి



**చుంచుపల్లి,అక్టోబర్ 11(ప్రజాజ్యోతి):** శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు చుంచుపల్లి సిద్ధమవుతోంది. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని సర్పంచ్ వీరన్న ఆధ్వర్యంలో దుర్గాదేవి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం అమ్మవారి విగ్రహాన్ని గ్రామానికి తీసుకురావడంతో స్థానికంగా పండుగ వాతావరణం నెలకొంది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, హారతులు నిర్వహించనున్నారు. దుర్గమ్మ దర్శనం కోసం భక్తులు తరలిరానుండటంతో నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. అమ్మవారిని వివిధ రూపాల్లో ఆరాధిస్తూ భక్తులు మొక్కులు చెల్లించుకోనున్నారు. దుర్గమ్మ అనుగ్రహంతో గ్రామ ప్రజలకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని సర్పంచ్ వీరన్నతో పాటు భక్తులు ఆకాంక్షిస్తున్నారు. అమ్మవారి పూజలతో చుంచుపల్లిలో నవరాత్రి వేడుకలు భక్తిమయ వాతావరణంలో కొనసాగనున్నాయి.



# రూ.6 లక్షలు ఇచ్చా.. నాకేం కాదు!

- సలహా ఇచ్చారు.. ఒక మెట్టు తీసేయమన్నారు..
- ఇప్పుడు త్వరగా షాప్ ఓపెన్ చేసుకోమంటున్నారు!
- ఎంజీ రోడ్డు డ్రైనేజీ ఆక్రమణదారుడి సంచలన వ్యాఖ్యలు?
- అధికారులు, నేతలకు ముడుపులు అందినట్లు జోరుగా ప్రచారం!
- స్థానిక శాసన సభ్యులు జోక్యం చేసుకోని ఉక్కుపాదం మోపాలని డిమాండ్..

**కొత్తగూడెం ఎంజీ రోడ్డులో ఫుట్ పాత్ ను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణం వెనుక అసలు కథ ఏమిటో, అధికారులు ఆడిన నాటకానికి సూత్రధారులు ఎవరో బట్టబయలవుతోంది. సెట్ బ్యాక్ లేకుండా, డ్రైనేజీని కమ్మేస్తూ చేపట్టిన కట్టడంపై కార్పొరేషన్ యంత్రాంగం ఏ ప్రయోజనాల కోసం ఇప్పటి వరకు మౌనం వహించిందో తెలుపుతూ స్థానికంగా ప్రచారంలో ఉన్న విషయాలు సంచలనం రేపుతున్నాయి. "నేను ఊరికే నిర్మాణం చేయడం లేదు.. దీనికోసం ఇప్పటికే ఇవ్వాల్సిన వారికి రూ. 6 లక్షల రూపాయలు ముడుపులు ఇచ్చేశాను.. నన్ను ఎవ్వరూ ఏమీ చేయలేరు" అని సదరు భవన యజమాని ధీమా వ్యక్తం చేసినట్లు ప్రచారం సాగుతుండటం పట్టణంలో పెను తుఫాను రేపుతోంది.**

● భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి

### అంతా స్క్రిప్ట్ ప్రకారమే నడిచిందా?

గత కొద్ది రోజులుగా ఎంజీ రోడ్డు ఆక్రమణపై ఫిర్యాదులు వెల్లువెత్తినా పట్టణాభివృద్ధి విభాగం కంటి తుడుపు చర్యలతో సరిపెట్టడం వెనుక అధికారులే మాస్టర్ ప్లాన్ ఇచ్చారనే ఆరోపణలు వస్తున్నాయి. "మీడియా, ప్రజల ఒత్తిడి తగ్గే వరకు ఊరికే ఒక చిన్న మెట్టును తీసేసినట్లు నాటకమాడండి.. ఆ తర్వాత రెండు రోజులు ఆగి మళ్లీ యథాతథంగా కట్టుకోండి" అని ముడుపులు తీసుకున్న కొందరు అధికారులే భవన యజమానికి సలహా ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.

ప్రజా స్థలాన్ని కాపాడాల్సిన వారే, ఆక్రమణదారుడికి దారులు చూపించారనే కథనాలు వింటుంటే వ్యవస్థ ఏ స్థాయిలో దిగజారిందో అర్థమవుతోందని స్థానికులు మండిపడుతున్నారు. ఇక గతంలో ఎలాంటి అనుమతులు లేకుండా అదే ప్రదేశంలో బోరు వేయించుకున్నప్పుడే కార్పోరేషన్ అధికారులు రూపాయి కూడా జరిమానా వేయలేకపోయారని, ఇప్పుడు వాస్తు పేరుతో డ్రైనేజీపైకి వచ్చి ఒక అడుగు నిర్మాణం చేపడితే కొంపలేం మునిగిపోతాయని యజమాని వ్యాఖ్యానించినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. "రోడ్డుపై నడిచే వారు ఇబ్బంది పడితే వీళ్లకేంటి సమస్య? అవసరమైతే ముమ్మందు ఇంకా కొద్దిగా ఎక్స్‌ట్రా పెంచి కట్టుకుంటాను" అనే ధీమా ఆక్రమణదారుడిలో కనిపించడానికి ఆ రూ. 6 లక్షల ముడుపుల ప్రచారమే కారణమనే సందేహాలు బలంగా వ్యక్తమవుతున్నాయి.

### ఎవరెవరికి ఎంత ముడుపులు ముట్టాయి?

ఈ విషయంలో లంచాలు చేతులు మారాయనే ప్రచారంలో భాగంగా పలువురి పేర్లు ఈ ఆక్రమణదారుడు చెబుతున్నట్లు తెలుస్తోంది. పట్టణంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఒక నేతకు రూ. 2 లక్షలు, ప్రణాళిక విభాగానికి చెందిన ఒక అధికారికి రూ. 2 లక్షలు, మరొక కీలక అధికారికి రూ. 1 లక్ష, అలాగే మరో నయా నేతకు రూ. 1 లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ. 6 లక్షలు చేతులు మారినట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

అంతేకాకుండా, చట్టపరమైన సమస్యలు రాకుండా త్వరత్వరగా షాప్‌ను ఓపెన్ చేసుకొని వ్యాపారం ప్రారంభించేయాలని, అప్పుడు భవనం పాతది అయిపోతుందని, కార్పోరేషన్ వారు కూడా సులభంగా ముట్టుకోలేరని సదరు అధికారులే ఉచిత సలహాలు ఇచ్చినట్లు సమాచారం.

### శాసనసభ్యులు జోక్యం చేసుకోవాలి!

అధికారులు, నాయకులు కలిసి నడిపారని వస్తున్న ఈ 'ముడుపుల నాటకం' కథనాల వల్ల పట్టణంలో ఫుట్‌పాత్‌లు మాయమై, డ్రైనేజీలు ఆక్రమణలకు గురవుతున్నాయి. బహిరంగంగానే లక్షల రూపాయలు చేతులు మారాయని, షాప్ ఓపెన్ చేసేందుకు కూడా ప్రణాళిక సిద్ధం చేశారని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు ఊరికే చూస్తూ ఉండిపోతారా? లేక స్పందిస్తారా? అనేది తేలాల్సి ఉంది. ఇక ఈ అంశంపై ఇప్పటికైనా కమ్యూనిస్టు నేత, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చొరవ తీసుకొని ఇలాంటి ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

తక్షణమే ఈ రూ. 6 లక్షల ముడుపుల వ్యవహారంపై సుమోటోగా సమగ్ర దర్యాప్తు జరిపించి, బాధ్యులైన అధికారులు, ప్రజాప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఎంజీ రోడ్డులో డ్రైనేజీని ఆక్రమించి కట్టిన ఆ నిర్మాణాన్ని నేలమట్టం చేయాలని కొత్తగూడెం ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఏడాది రెండేళ్ల ఉద్యోగం.. ఆపై మాకేంటి లాభం?

కొత్తగూడెం కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారుల తీరుపై స్థానికంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. "మేము ఇక్కడ ఉద్యోగం చేసేది ఒకటే లేదా రెండేళ్లు.. ఆ తర్వాత మా బదిలీ ఎలాగూ తప్పదు. ఈ లోపే అందినకాడికి దండుకోవాలి" అన్న చందంగా కొందరు అధికారులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇందులో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ (టీపీఓ) నవీన్ కుమార్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు కూడా అక్రమ నిర్మాణాల విషయంలో ఇదే తరహా అలసత్వాన్ని, లాలూచీ వైఖరిని ప్రదర్శిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. నిబంధనల అమలును పక్కనబెట్టి, స్వప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తున్న అధికారుల తీరుపై విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అయితే ప్రస్తుతం కార్పొరేషన్‌లో ఉన్న టౌన్ ప్లానింగ్ విభాగంలో కీలకంగా ఉన్న ఓ అధికారి స్థానిక కొత్తగూడెం ప్రాంతానికి చెందినవాడే అయినప్పటికీ, పట్టణ ప్రణాళిక పట్ల ఇంతటి నిర్లక్ష్య వైఖరిని ఎందుకు చూపిస్తున్నాడనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. **ఉద్యోగం పొందిన కేవలం ఒక దశాబ్ద కాలంలోనే అతని ఆర్థిక స్థితి ఎన్ని కోట్లకు పెరిగింది? అన్న వివరాలు.. తదుపరి కథనంలో**

# డ్రామాలా కాంతారావుపై మండల కాంగ్రెస్ ఫైర్

- మంత్రులను విమర్శించే అర్హత రేగాకు లేదు
- బీఆర్ఎస్ హయాంలో ఇసుక దందాతోనే రోడ్లు ధ్వంసం
- ఇప్పుడు ఏఐ బొమ్మలతో కాంతారావు డ్రామాలు
- కోట్ల నిధులు తెచ్చి రోడ్డు పనులు మొదలు పెడుతుంటే క్రెడిట్ కోసం పాకులాట
- బేషరతుగా క్షమాపణ చెప్పకపోతే పర్యటనలు అడ్డుకుంటాం
- మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ హెచ్చరిక



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు. అక్టోబర్ 11, ప్రజాజ్యోతి**

పినపాక నియోజకవర్గంలో రోడ్డు పనులు ప్రారంభం కాబోతున్నాయని తెలిసి మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు క్రెడిట్ కోసం డ్రామాలు ఆడుతున్నారని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీర్నాకి నవీన్ మండిపడ్డారు. సోషల్ మీడియాలో ఏఐ బొమ్మలు పెట్టి ప్రజా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడం సిగ్గుమాలిన చర్య అని ఫైర్ అయ్యారు. ఆదివారం మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్షుడు పీర్నాకి నవీన్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పినపాక నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని, బీఆర్ఎస్ హయాంలో ఏర్పడిన ఇసుక ర్యాంపుల దందా వల్లే నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లన్నీ గుంతలు పడి సర్వనాశనం అయ్యాయని ఆరోపించారు. ఆ రోడ్లను బాగు చేయడానికి ప్రస్తుత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి ముఖ్యమంత్రితో మాట్లాడి పనులు ప్రారంభించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సోషల్ మీడియా ద్వారా ప్రజా ప్రభుత్వంపై, మంత్రులపై, ప్రజాప్రతినిధులపై దుష్ప్రచారం చేస్తున్నారని, ఏఐ టెక్నాలజీతో రోడ్డు బొమ్మలు సృష్టించి ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలోనే బూర్గంపాడు మండలం నుంచి పినపాక మండలం దిగినేపల్లి వరకు ఆర్ అండ్ బి రోడ్డు పనులు ప్రారంభం కాబోతున్నాయని, ఇది తెలిసే మాజీ మెప్పు కోసం పాకులాడుతున్నారని విమర్శించారు. మాజీ నోరు అదుపులో పెట్టుకోవాలని, వెంటనే బేషరతుగా రాష్ట్ర మంత్రులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆయన పర్యటనలను కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి రహీంపా షా, శివాలయం గుడి ఛైర్మన్ కూచిపూడి బాబు, సీనియర్ నాయకులు జీవి, సిరపు గణేష్ రెడ్డి, టౌన్ నాయకులు చప్పిడి రామసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రి మహోత్సవ పూజల్లో పాల్గొన్న సొసైటీ ఛైర్మన్ - కొత్వాల



**కొత్తగూడెం కలెక్టరేట్, పాల్వంచ / అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి)** దసరా మహోత్సవాల సందర్భంగా ఆదివారం పాల్వంచ మండలం కేశవాపురం – జగన్నాధపురం గ్రామంలోని కనకదుర్గ దేవి స్థానం పెద్దమ్మ గుడిలో పాల్వంచ సొసైటీ ఛైర్మన్, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పూజల్లో పాల్గొన్నారు. శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు దేవాలయంలో ఆదివారం నుండి 20 తేదీ దసరా పండుగ వరకు జరగనున్నాయి. ఆదివారం కలశస్థాపన పూజల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కొండం వెంకన్నగౌడ్, వై. వెంకటేశ్వరరావు (వై.వి), చింతానాగరాజు, వనమా సంపత్ కుమార్, బూసి శ్రీను, గంధం నరసింహారావు, కొండం పుల్లయ్య, ధర్మరాజుల నాగేశ్వరరావు, వసుంధర రాము, డోనర్ శ్రీనివాసరావు, సత్తిపండు, బండపల్లి వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పాత పాల్వంచలో ఘనంగా గ్యార్మీ పండుగ వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల
- కార్పొరేటర్ విమలాదేవి దంపతులు



**కొత్తగూడెం కలెక్టరేట్ ,పాల్వంచ / అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి)** పాతపాల్వంచలోని జండాల బజార్‌లో ముస్లిం మత పెద్దలు, మత గురువులు, ముస్లిం యూత్ ల ఆధ్వర్యంలో శనివారం రాత్రి గ్యార్మీ పండుగను ఘనంగా నిర్వహించారు, జండాల కు హస్త ముద్రలు వేసి జండాలను ఊరేగించారు. జండాలను వెలికి తీసి , మంచి గంధం సమర్పించి, అత్యంత భక్తి భావనలతో ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాత పాల్వంచ 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని కొత్వాల దంపతులు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు షేక్ ఖాజామియా, జానీమియా, మహమ్మద్ ఆలీ, మజీద్ కమిటీ అధినేతలు షేక్ ఖయ్యూం, షేక్ షాకీర్, షేక్ అజ్మీత్ అలీ, షేక్ యాకూబ్, షేక్ జాకీర్ హుస్సేన్, షేక్ యాకూబ్ అలీ, షేక్ రహమత్ అలీ, షేక్ జమీర్, జండాల బజార్ యూత్ సభ్యులతో పాటు చిన్నపండు, బూసి శ్రీను, ఫరీద్, కోడూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# శీతల పానీయం తాగి మహిళ అస్వస్థత

- భద్రాచలంలో గడువు ముగిసిన శీతల పానీయాలు విక్రయాలు
- డిస్ట్రిబ్యూటర్ సరఫరాపైనా అనుమానాలు
- దక్షిణ అయోధ్య రామాలయం పరిసరాల్లో తనిఖీలు చేపట్టాలి
- అధికారులకు భక్తులు, స్థానికుల విజ్ఞప్తి

**భద్రాచలం, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పరిసరాల్లో గడువు ముగిసిన శీతల పానీయాలు విక్రయిస్తున్నారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. మణికంఠ కిరాణా దుకాణంలో కొనుగోలు చేసిన 'మినిట్ మెయిడ్ పల్పీ ఆరెంజ్' తాగిన అనంతరం ఓ మహిళ అస్వస్థతకు గురై కళ్లు తిరిగి పడిపోయినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఆమెను ఆర్ఎంపీ వైద్యుడి వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించినట్లు తెలిపారు. అయితే, మహిళ అస్వస్థతకు పానీయమే కారణమా, బాటిల్ గడువు ముగిసిందా అన్నది అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

**›› డిస్ట్రిబ్యూటర్ తీరుపై అనుమానాలు**

దుకాణదారుడిని ప్రశ్నించగా, కంపెనీ సరఫరా చేసిన సరుకునే విక్రయిస్తున్నామని , తమకు ఎటువంటి సంబంధం లేదని, విక్రయిదారుడు చేతులు దులుపుకుంటున్నట్లు బాధితులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గడువు ముగిసిన ఉత్పత్తులు దుకాణాలకు ఎలా చేరుతున్నాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలోనూ తక్కువ ధరలకు గడువు ముగిసిన శీతల పానీయాలను, డిస్ట్రిబ్యూటర్ కొనుగోలు చేసి దుకాణదారులకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయంపై ప్రశ్నించిన వారితో దురుసుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు సైతం ఉన్నాయని పేర్కొంటున్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సి ఉంది.

**›› ఆహార భద్రత అధికారుల తనిఖీలు ఏవీ....!**

భద్రాచలం ప్రముఖ పుణ్యక్షేత్రం కావడంతో నిత్యం వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆలయ పరిసరాల్లోని కిరాణా దుకాణాలు, శీతల పానీయాల విక్రయ కేంద్రాల్లో ఆహార భద్రత అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా కోకా–కోలా పంపిణీ వ్యవస్థలోనూ తనిఖీలు నిర్వహించి, సరఫరా అవుతున్న ఉత్పత్తుల గడువు తేదీలు, నిల్వ విధానం, కొనుగోలు బిల్లులను పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, ప్రజారోగ్య పరిరక్షణలో నిర్లక్ష్యానికి తావివ్వకూడదని డిమాండ్ చేస్తున్నారు.







# మున్నూరు కాపు కార్పొరేషన్ కు రూ.1,000 కోట్లు కేటాయించాలి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉపాధి లేక యువత తీవ్ర ఇబ్బందులు
- సమాజ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తా: కొండ దేవయ్య పటేల్



**భద్రాచలం, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** మున్నూరు కాపుల ఆర్థిక, సామాజిక వికాసానికి ప్రభుత్వం వెంటనే మున్నూరు కాపు కార్పొరేషన్ కు రూ.1,000 కోట్ల నిధులు కేటాయించాలని తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ డిమాండ్ చేశారు. భద్రాచలంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ పెన్నింటి రాజశేఖర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్నూరు కాపు యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దేవయ్య పటేల్ ఆవేదన వ్యక్తం చేశారు.కేవలం కార్పొరేషన్ ప్రకటనలకే పరిమితం కాకుండా, యువతకు ఉపాధి కల్పించేందుకు తక్షణమే రూ. 1,000 కోట్ల నిధులు విడుదల చేయాలని స్పష్టం చేశారు. తెలంగాణలో 40 నుంచి 50 లక్షల మంది మున్నూరు కాపులు ఉండగా, గత కేసీఆర్ ప్రభుత్వం 23 లక్షలుగా, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం 13 లక్షలుగా చూపించడం శోచనీయమని విమర్శించారు.సంఘం నాయకులు డాక్టర్ పిన్నింటి రాజశేఖర్, తమ్మళ్ల వెంకటేశ్వరరావు ( టివి ), ధనం అడబాల వెంకటేశ్వరరావు యర్రంశెట్టి కృష్ణ రామలింగేశ్వరరావు , బందు వెంకటేశ్వరరావు , శశిధర్ , ప్రసాద్ ,అక్కయ్య, వారాల వేణు శ్రీకాంత్ ,మహేష్ పాల్గొన్నారు.

## బతుకమ్మ పాటలు.. మహిళల ఆటపాటలతో అన్నపురెడ్డిపల్లిలో సందడి!

- తొలిరోజు బతుకమ్మ వేడుకల్లో మహిళల ఉత్సాహం
- మండలంలోని అన్ని పంచాయతీల్లో దుర్గామాత పూజలు.. బతుకమ్మ పాటలతో పండుగ శోభ





**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 11, (ప్రజాజ్యోతి):** అన్నపురెడ్డిపల్లి మండలంలో బతుకమ్మ సంబరాల తొలిరోజు మహిళల ఉత్సాహం, బతుకమ్మ పాటలు, కోలాటాలతో పండుగ వాతావరణం నెలకొంది. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామపంచాయతీల్లో దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక అలంకరణలు చేశారు. అమ్మవారి విగ్రహాల వద్ద భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహిళలు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామాల్లోని దుర్గామాత విగ్రహాల వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో చేరి బతుకమ్మ పాటలు పాడుతూ పండుగ సందడిని తీసుకొచ్చారు. సాయంత్రం వేళ మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలను నిర్వహించారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, మహిళల ఆటపాటలు గ్రామాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామపంచాయతీల్లో బతుకమ్మ పాటలు, కోలాటాలతో పండుగ శోభ సంతరించుకుంది. చిన్నాపెద్దా తేడా లేకుండా మహిళలు ఉత్సాహంగా పాల్గొనడంతో గ్రామాలన్నీ సందడిగా మారాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ తొలిరోజే అన్నపురెడ్డిపల్లి మండలంలోని పల్లెల్లో ఆనందాన్ని నింపింది.

## మల్లెలమడుగులో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

- జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకలు..
- ముఖ్య అతిథిగా హాజరైన అరుణోదయ సాంస్కృతిక కళాకారిణి విమలక్క



**అశ్వాపురం:అక్టోబర్ 11,ప్రజాజ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అరుణోదయ సాంస్కృతిక కళాకారిణి విమలక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ప్రకృతిని పూజిస్తూ, పూలను అందంగా పేర్చి బతుకమ్మను ఆరాధించడం తెలంగాణ ప్రత్యేకత అని ఈ ఉత్సవాలు చాటిచెప్పాయి. బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విమలక్క హాజరు కావడంతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణ ఏర్పడింది. తెలంగాణ కళలు, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని ఈ వేడుకలు గుర్తుచేశాయి. పాఠశాలల్లో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు తెలంగాణ పండుగల విశిష్టత, సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. మల్లెలమడుగు గ్రామంలో నిర్వహించిన ఈ బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిభంబించాయి.

## కాకతీయుల కాలం నాటి తుమ్మలచెరువు.. పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి!

- చారిత్రక ఆనవాళ్లకు ప్రకృతి అందాల తోడు
- పర్యాటక సౌకర్యాలు కల్పిస్తే ప్రాంతానికి గుర్తింపు.
- . స్థానికులకు ఉపాధి
- ప్రభుత్వమే ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రజల విజ్ఞప్తి



**అశ్వాపురం, అక్టోబర్ 11,ప్రజాజ్యోతి** అశ్వాపురం మండలం పరిధిలోని కాకతీయుల కాలం నాటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన తుమ్మలచెరువు నేటికీ ప్రకృతి అందాలతో చూపరులను ఆకట్టుకుంటోంది. చెరువు చుట్టూ విస్తరించిన పచ్చని ప్రకృతి, ఆహ్లాదకరమైన వాతావరణం, నీటి సోయగాలు పర్యాటకులను ఆకర్షించే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఇంతటి ప్రత్యేకత కలిగిన తుమ్మలచెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. చరిత్రకు సాక్ష్యంగా తుమ్మలచెరువు తెలంగాణ ప్రాంతానికి కాకతీయుల కాలం నుంచి చెరువులు, కుంటలు, జలవనరుల నిర్మాణంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. వ్యవసాయానికి నీరందించడంతోపాటు ప్రజల జీవన విధానంలో చెరువులు కీలక పాత్ర పోషించాయి. ఈ నేపథ్యంలో తుమ్మలచెరువు చారిత్రక నేపథ్యాన్ని వెలుగులోకి తీసుకురావడంతోపాటు, దాని ప్రాచీనతకు సంబంధించిన ఆధారాలను సేకరించి భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

చెరువు చరిత్ర, నిర్మాణ కాలం, అప్పటి పాలకులు, నీటి నిర్వహణ విధానాలపై సంబంధిత శాఖలు పరిశోధన చేపడితే ఈ ప్రాంతానికి మరింత చారిత్రక గుర్తింపు లభించే అవకాశం ఉంది. చరిత్రను కాపాడుతూ ప్రకృతి సంపదను పరిరక్షించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రకృతి అందాలకు నిలయం**

తుమ్మలచెరువు పరిసర ప్రాంతాలు ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకునేలా ఉన్నాయి. చెరువు నీరు, పరిసరాల్లోని పచ్చదనం, ప్రశాంతమైన వాతావరణం పర్యాటక అభివృద్ధికి అనుకూలంగా ఉన్నాయి. కుటుంబాలతో కలిసి సందర్శించేందుకు, ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు ఈ ప్రాంతాన్ని అనువైన ప్రదేశంగా తీర్చిదిద్దవచ్చని స్థానికులు పేర్కొంటున్నారు. సరైన ప్రణాళికతో అభివృద్ధి చేస్తే తుమ్మలచెరువు మండలానికే ప్రత్యేక పర్యాటక ఆకర్షణగా మారే అవకాశం ఉంది. అయితే ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు చెరువు సహజ స్వరూపం దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

**పర్యాటక సౌకర్యాలు కల్పించాలి**

తుమ్మలచెరువును పర్యాటక కేంద్రంగా ప్రకటించి, సందర్శకులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. చెరువు పరిసరాల్లో పార్కులు, ఆహ్లాదకరమైన నడక మార్గాలు, కూర్చునేందుకు బెంచీలు, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు, వాహనాల పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు.

అలాగే పర్యాటకులకు చారిత్రక వివరాలు తెలియజేసే సమాచార బోర్డులు ఏర్పాటు చేయడంతోపాటు, చెరువు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. పర్యాటకుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అవసరమైన రక్షణ ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

**అభివృద్ధితో స్థానికులకు ఉపాధి**

తుమ్మలచెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే అశ్వాపురం మండలానికి మరింత గుర్తింపు లభించడమే కాకుండా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పర్యాటకుల రాక పెరిగితే స్థానికంగా చిరువ్యాపారాలు, ఆహార విక్రయ కేంద్రాలు, ఇతర సేవలకు డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. దీంతో స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ప్రయోజనం చేకూరుతుంది.

అయితే పర్యాటక అభివృద్ధి పేరుతో చెరువు నీటి వనరులు, సహజ పర్యావరణం దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రజలు సూచిస్తున్నారు.

**ప్రభుత్వం స్పందించాలి**

చారిత్రక నేపథ్యం, ప్రకృతి అందాలు కలిగిన తుమ్మలచెరువుకు తగిన గుర్తింపు తీసుకురావడానికి ప్రభుత్వం చొరవ చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, చెరువు చరిత్రపై అధ్యయనం చేయడంతోపాటు పర్యాటక అభివృద్ధికి అవసరమైన ప్రణాళిక రూపొందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి, దశలవారీగా మౌలిక సదుపాయాలు కల్పిస్తే తుమ్మలచెరువు భవిష్యత్తులో ప్రముఖ పర్యాటక ఆకర్షణగా ఎదిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## వేదమంత్రోచ్ఛారణలతో గోదావరి నదీ హారతి

- ► భక్తిభావంతో పులకించిన భక్తజనం



**భద్రాచలం, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** భద్రాచలం గోదావరి కరకట్ట వద్ద ఆదివారం సాయంత్రం భద్రాద్రి పురోహితుల సంఘం ఆధ్వర్యంలో నదీహారతి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భద్రాద్రి పురోహితుల సంఘం అధ్యక్షుడు రామవజ్జల రవికుమార్ మాట్లాడుతూ భక్తుల ఆదరాభిమానాలతో వేదమంత్రోచ్ఛారణల మధ్య గోదావరి హారతి నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, లోకకల్యాణం సిద్ధించాలని ప్రార్థించినట్లు తెలిపారు. ముందుగా గణపతి పూజ, గోదావరి అష్టోత్తర శతనామార్చన నిర్వహించి, భక్తులతో 108 సార్లు శ్రీరామ నామస్మరణ చేయించారు. అనంతరం సీతారామచంద్రస్వామికి 12 సార్లు, గోదావరి మాతకు 21 సార్లు హారతి సమర్పించారు. ప్రతి ఆదివారం నిర్వహించే ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి, గోదావరి మాత ఆశీస్సులు పొందాలని రవికుమార్ కోరారు. అనంతరం శాంతి మంత్ర పఠనం చేసి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ బికార్యక్రమంలో రవికుమార్ శర్మ, సత్యప్రసాద్ శర్మ, రామాచార్యులు, తేజశర్మ, సుబ్రహ్మణ్యం శర్మ, తిరుపతిరావు, శివ, పీఎస్ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గ్రావెల్ తవ్వకాలను అడ్డుకోవాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు




**చర్ల, అక్టోబర్ 11:(ప్రజా జ్యోతి):** చర్ల మండలం లక్ష్మీ కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలోని కస్తూరిబా పాఠశాల వెనుక భాగంలో ఉన్న ప్రభుత్వ గ్రావెల్ గుట్టను కొందరు అనుమతులు లేకుండా తవ్వి తరలిస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు ఆరోపించారు. అక్టోబర్ 10వ తేదీ రాత్రి నాలుగు లారీలు, జేసీబీలతో గ్రావెల్ తవ్వకాలు చేపట్టారని, దీనివల్ల ప్రభుత్వానికి లక్షలాది రూపాయల విలువైన సంపద నష్టం వాటిల్లుతోందని అన్నారు. ఈ అక్రమ తవ్వకాల విషయాన్ని లక్ష్మీ కాలనీ సర్పంచ్, గ్రామస్తులతో కలిసి మండల అధికారులకు, చర్ల తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల సమీపంలో తవ్వకాలు జరపడం వల్ల భవనానికి, ప్రహరీ గోడకు పాక్షికంగా నష్టం వాటిల్లిందని, తాగునీటి పైప్‌లైన్ కూడా దెబ్బతినడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని జీపీ పల్లి–1 ఇసుక ర్యాంపుకు సంబంధించిన వ్యక్తి కొటేరు శ్రీనివాసరావుకు చెందిన లారీలు, జేసీబీలతో ప్రభుత్వ అనుమతులు లేకుండా రాత్రి వేళల్లో గ్రావెల్‌ను తరలిస్తున్నారని ఇర్పా శ్రీనివాసరావు ఆరోపించారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి తవ్వకాలను అడ్డుకోవాలని, ప్రభుత్వ సంపదను పరిరక్షించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.